ANDHRA JYOTHI
15 APR 2021




అటు, ఇటు పచ్చటి పొలాలు.. మధ్యలో ఏపుగా పెరిగిన చెట్ల మధ్య పొడవాటి రహదారి.. ఎంతో ఆహ్లాదకరమైన ఈ ప్రదేశం 216 జాతీయ రహదారిపై యానాం-మురమళ్ల రోడ్డులో ఉంది..

● యానాం

**యానాం:** అంబేడ్కర్ జయంతి వేడుకలు యానాం సమాచార శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కొత్త బస్టాండ్‌లోని అంబేడ్కర్ సర్కిల్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పరిపాలనాధికారి అమన్‌శర్మ పూల మాలలు వేసి నివాళులర్పించారు. అన్నాడీఎంకే, ఎన్ఆర్ కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. ఆయా పార్టీలు, సంఘ అభిమానులతో కలిసి ర్యాలీగా వెళ్లి యానాం నియోజకవర్గంలోని పలు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్వతంత్ర అభ్యర్థి గొల్లపల్లి శ్రీనివాస అశోక్ సతీమణి స్నేహ యానాంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహాలకు పూలమలలువేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ సంక్షేమ సంఘం, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ సర్కిల్ వద్ద అంబేడ్కర్ జయంతి నిర్వహించారు. స్థానిక దవులూరి కాంప్లెక్స్‌లో దవులూరి పతి ఆధ్వర్యంలో 63మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్‌పిఐ నాయకుడు మోకా మోహనరావు, గుత్తుల రామారావు తదితరులు పాల్గొన్నారు.ఎట్టణంలో అంబేడ్కర్ యువత భారీ ర్యాలీ నిర్వహించింది.

## అయ్యప్పస్వామి ఆలయంలో లక్ష్మీగణపతి హోమం

యానాం, ఏప్రిల్ 14: స్థానిక ఫెర్రిరోడ్డులోని భక్తమణికంఠ అయ్యప్ప స్వామి ఆలయంలో అభిషేకాలు, లక్ష్మీ గణపతి హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు కొండవీటి చందు శర్మ, ఆలయ కమిటీ ప్రతినిధులు ఆకుల నాగేశ్వరరావు, చెక్క నూక రాజు, పెద్దిరెడ్డి సతిష్, అకులు మార్కెండుయులు. బర్రె మళ్ళేశ్వరరావు, అన్యం వెంకటేశ్వరరావులు తదితరులు పాల్గొన్నారు.

ENADU
15 APR 2021

*గణపతి హోమం..* : **యానాం :** మళయాల నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని యానాం ఫెర్రీరోడ్డులోని అయ్యప్ప ఆలయంలో బుధవారం గణపతిహోమం నిర్వహించారు.

## యానాంలో 13 మందికి పాజిటివ్

**యానాం :** యానాంలో బుధవారం 304 మందికి కరోనా పరీక్షలు నిర్వహించగా 13 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయినట్లు ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు.

15 APR 2021 JANASPANDANA

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

## జయంతి వేడుకల్లో పాల్గొన్న గొల్లపల్లి లక్ష్మి స్నేహ, పలువురు నాయకులు



యానం, ఏప్రిల్ 14 (జనస్పందన విలేకరి) స్థానిక కేంద్రపాలిత ప్రాంతంగా నియోజకవర్గంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 130వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి తొలుత అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న నిలువెత్తు విగ్రహానికి గొల్లపల్లి లక్ష్మి స్నేహ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వలపుల లక్ష్మి స్నేహ మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన మహిళల ఓటు హక్కును నేడు మహిళలు స్వేచ్ఛగా ఓటు వినియోగించుకుంటున్నారు. అంటే అది అంబేద్కర్ పుణ్యమేనని ఆమె అన్నారు. రిజర్వేషన్ల సమ ఫలాలు అన్ని కులాల వారికి అందుతున్నాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మేడపాటి ధర్మారెడ్డి, తిరుకోటి గోపి, మాగాపు సుబ్బారావు, పెట్ట హరిబాబు, కవల కోటేశ్వరరావు, మనోజ్ కుమార్, దుర్గబాబు, మున్నా, పండు సిద్ధార్థ కృపావతి, చింతకాయల వెంకటలక్ష్మి, అనిత కనకాల చెల్లమ్మ, తదితరులు నాయకులు, యానం పట్టణంలో వివిధ గ్రామాలలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.

VAARTHA
15 APR 2021



యానాం, ఏప్రిల్14, ప్రభాతవార్త:
రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ 130వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక దవులూరికాంప్లెక్స్ ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

ANDHRA PRABHA
15 APR 2021

## వాడవాడలా మహనీయుడికి ఘన నివాళి

**యానాం, ప్రభన్యూస్ :** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం నియోజకవర్గంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 130వ జయంతి వేడుకలు వాడవాడలా ఘనంగా నిర్వహించారు స్థానిక పరిపాలనాధికారి అమన్ శర్మ పాత బస్టాండ్ అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్న నిలువెత్తు కాంస్యవి గ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అదేవిధంగా వాడ వాడ అంబేద్కర్ విగ్రహాలకు అయా గ్రామాల ప్రజలు పూలమాలలు వేసి నివాళులర్పించారు డాక్టర్ అంబేద్కర్ వెల్ఫే ర్ అసోసియేషన్ అద్వర్యం లో దళిత గ్రామాల్లోని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు స్వతంత్ర అభ్యర్థి సతీమణి గొల్లపల్లి లక్ష్మి స్నేహ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

15 APR 2021
PRAJA SAKTHI

...ు. **యానాంలో** ఆటో కార్మిక సంఘులు టాక్సీ స్టాండ్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, ఆటో కార్మిక సంఘాలు నాయకులు పూలమాలలు వేశారు.